Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 191 పేజీలు 8 వెల : 5 డిసెంబర్ 22 ఆదివారం 2024

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక



వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## ఐదేళ్ల జగన్ పాలనలో మాయ చేశారు

ధాన్యం కొన్నాక ఆరు నెలల వరకు చెల్లింపులు నిల్

మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

ఉత్తరాంధ్ర వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం



# గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యం

**సర్పంచ్‌లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు**

**డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని**

**రూ.105 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం**

**రెండోరోజూ గిరిజన గ్రామాల్లో పవన్ పర్యటన**



విజయనగరం:: ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో వున్నట్టే లెక్క అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజల ఆవేదన, బాధ తెలుసుకోవడం కోసమే అటవీ ప్రాంతంలో పర్యటించామన్నారు. రూ. 105 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదని.. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో మేం వున్నామని కచ్చితంగా చెబుతున్నామన్నారు. 19 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మంతి పర్యటనలో గిరిజనుల సమస్యను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. 'డోలీ మోతల విముక్త ఏపీ'లో భాగంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యమని.. ప్రభుత్వం మారింది, పంచాయతీ సర్పంచ్‌లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామన్నారు. 100 మంది జనాభా ఉన్న గ్రామాలకు రోడ్లు నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ మహా సంకల్పమని వెల్లడించారు. ఏటా రూ. 350కోట్లు రహదారులు, ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నమ్మకం గెలుచుకోవడానికి ఇక్కడకు వచ్చాను.. ఐదేళ్ల పనితీరు గమనించి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. తాను, ముఖ్యమంత్రి మనసు పెట్టకపోతే ఇవాళ ఏజెన్సీలో రోడ్లు లేవన్నారు. ÷నాన్స్ ఎలా హ్యాండిల్ చెయ్యాలో తెలియదు.. ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం వాటిని పరిష్కరించడం మాత్రం తెలుసన్నారు. జనవరిలో రూ. 250 కోట్లు రహదారుల నిర్మాణం కోసం కేంద్రం నిధులు ఇవ్వనుందని తెలిపారు. తిట్లు తిన్నాం.. కుటుంబ సభ్యులను టా÷–గ్గ÷ట్ చేసినా భరించి నిలబడ్డాం.. దాని ఫలితం ఇవాళ ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లభించిందన్నారు. గంజాయిని ఒక సామాజిక సమస్యగా చూడాలని పవన్ అన్నారు. గంజాయి గిరిజన ఆచార వ్యవహారాలు దాటి కమర్షియల్ అయిందన్నారు. యువత, పిల్లలు చెడిపోవడానికి గంజాయి కారణమంటూ వ్యాఖ్యానించారు. మత్తులో ఇటీవల కడపలో టీచర్‌పై దాడి చేసి కొందరు విద్యార్థులు దారుణంగా ప్రవర్తించారన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు కల్పిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గంజాయి సాగు వదిలేయమని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గంజాయి గ్రామాలను దాటి ఎక్స్‌పోర్ట్ వరకు వెళ్లడంతో ఏపీ గంజాయి కేపిటల్‌గా మారిందని మండిపడ్డారు. గంజాయిని మీరు వదిలే వరకు మిమ్మల్ని వదలనన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తనకు గిరిజన ఆచార వ్యవహారాలు చాలా ఇష్టమని పేర్కొన్నారు. మీ ఇంట్లో ఒక వ్యక్తి ప్రభుత్వంలో ఉన్నాడనీ గుర్తు పెట్టుకోవాలన్న ఆయన.. మంచి పని చేసే వాడికి ఆపద ఉండదు.. ఉండకూడదు.. దీనిని తాను బలంగా నమ్ముతానన్నారు. సినిమా కోసం తాను ఎప్పుడూ కల కనలేదని.. దేశం కోసం, ప్రజల కోసం కల కన్నానన్నారు. మనసు, బుద్ధి కలిస్తే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సినిమా పరిశ్రమ ఇక్కడికి రావాలని.. విదేశాలలో ఉండే చాలా సుందరమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఇటువంటి చోట షూటింగ్‌లు చేస్తే స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రైతు భరోసాపై చర్చ

**ఏడో రోజు ప్రారంభమైన శాసన సభ సమావేశాలు**





కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?సిఎం రేవంత్ రెడ్డి కేటీఆర్- హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీశ్ రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరిపిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోంది..

**24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా : మాజీ మంత్రి కేటీఆర్**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం**

## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

**గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్**

## పుష్పా-2 ఘటన

**ఎంతో కలిచివేసింది...**

కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
సమాజం ఎటువైపు పోతుంది..హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలిహీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?ఉంటే చెప్పండి..
అలా నడుచుకుంటాం : తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదుఅసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి



**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా**

**సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం**

**గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం**

**బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి**


## రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

**స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి**

ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే : మండల ఛైర్మన్
హైదరాబాద్ భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఛైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.







Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

## ఇ.వి.ఎం లు కాదు .. అసలు సమస్య తెలుసుకోవాలి

ఇ.వి.ఎంలపై సుప్రీంకోర్టులో మరో వ్యాజ్యం దాఖలయింది. దీనిపై జనవరి 20వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో విచారణ జరగనుంది. న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరుపుతుందని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ప్రకటించింది. ఇదే తరహా ఉపశమనం కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరుగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్‌బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది. ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది.

దీనివల్ల లబ్ధి పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.

## విజయోత్సవాలు ముగిశాయి...హామీల సంగతేంది!

రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకుంది. ఇందులో తప్పు పట్టవలసినది ఏమీ లేదు. ఐతే, విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం సంప్రదాయం. ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సన సందర్భం కూడా ఇదే. అయితే అధికార పార్టీలు సత్సంప్రదాయన్ని పాటించటం లేదు అనేది నిజం. పాలక పార్టీలు బలహీనపడడానికి కారణం కూడా ఇదే. ఇందుకు బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. అధికారంలో ఉన్నపుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లి వుంటే అంత సులభంగా ఓడిపోయేది కాదేమో. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి నానా తంటాలు పడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి, రైతుల దురవస్థలను తొలగించాల్సింది ప్రభుత్వమే.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది.

పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు. కాని ప్రపంచంలో చాలా దేశాలు ఈ పరిశ్రమను వదులుకుంటున్నాయి. మందుల ఉత్పత్తి చాలా ఖర్చుతో కూడుకున్నది.. ఫార్మా పరిశ్రమలు విసర్జించే వ్యర్థ, విష పదార్థాలు పర్యావరణ భద్రతకు హాని చేకూర్చేవి. జల, వాయు కాలుష్యాలు సరేసరి. అందుకే సంపన్న దేశాలు ఆ పరిశ్రమలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిస్తున్నాయి. కనుకనే భారత్ లాటి వర్ధమాన దేశాలు అడిగనదే తడవుగా చాలా పెద్ద ఎత్తున వస్తాయి.

## సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్






**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,డిసెంబర్21:**

సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ చైర్మన్ హెూదాలో మాట్లాడుతూ అదనపు ఎస్పి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్ స్టేషన్ దుగరాజ పట్నం కు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులకు, కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాలకు సంబంధించి నిధుల అందుబాటు మేరకు పరిశీలించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. మెరైన్ అధికారుల కోరిన మేరకు పూడి రాయి దరువు వద్ద జెట్టి నిర్మాణానికి స్థలం గుర్తించారని అధికారులు చెబుతూ, అటవీ, పర్యావరణ తదితర అనుమతులు వచ్చిన తర్వాత జెట్టీ నిర్మాణానికి అవసరమైన 48 కోట్ల రూపాయల నిధులను షార్ వారు ఇస్తామని తెలిపారని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఆ మేరకు సంబంధిత ఫారెస్ట్, రెవెన్యూ తదితర అధికారులు పురోగతి చూయించాలని కలెక్టర్ అన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ ఆధార్ కార్డు బయోమెట్రిక్ కార్డు వెంట తీసుకొని వెళ్లేలా చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజును కలెక్టర్ ఆదేశించారు. తూపిలి పాలెం దుగరాజపట్నం బీచ్ లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసు అధికారులకు సూచిస్తూ దానికి అవసరమయ్యే నిధులను సమకూరుస్తామని తెలిపారు. మన రాష్ట్రానికి చెందిన బోట్లు గుర్తించడానికి వాటికి నిబంధనల మేరకు కలర్ కోడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ నందు ఖాళీలను భర్తీ కొరకు కోరగా సంబంధిత శాఖలు వారి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జిల్లా మత్స్య శాఖ వారు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అవసరం మేరకు సముద్రంపై అక్రమంగా చేపల వేట జరగకుండా జాయింట్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. తమిళనాడు నుండి మత్స్యకారులు మెకనైజడ్ బోట్లతో అక్రమంగా మన వైపు ఉన్న సముద్ర జలాల్లో చేపలు పట్టడం జరుగుతోందని అధికారులు తెలుపగా సదరు అంశం ప్రభుత్వం దృష్టికి పరిష్కార దిశగా తీసుకెళ్లడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే వారాంతపు సెలవులలో, పండుగల సందర్భాలలో తగినంత మంది గజ ఈతగాళ్లను బీచ్ ల వద్ద మెరైన్ పోలీసుల సమన్వయం చేసుకుని ఏర్పాటు చేసి పనిచేసేలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తగినన్ని నైలాన్ రోప్ లు, లైఫ్ జాకెట్లు తదితర సామాగ్రి అవసరముందని కోస్ట్ గార్డ్ అధికారులు తెలుపగా తగినంత సామాగ్రిని వారికి అందజేయాలని జిల్లా మత్స్య శాఖ అధికారినీ ఆదేశించారు. అలాగే మరింత అవసరమైతే ప్రతిపాదనలు సత్వరమే సిద్ధం చేసి పంపాలని సూచించారు. మెరైన్ పోలీసులు మాట్లాడుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ గారి చొరవతో తిరుపతి జిల్లా తీర ప్రాంతమైన శ్రీనివాసపురం వద్ద సముద్రంలో నెల్లూరు జాలర్లు చిక్కుకున్న సమయంలో వారిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయమని తెలిపారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది కోస్టల్ పోలీస్ అధికారులు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పుడు సమన్వయం చేసుకుని పాల్గొనాలి అని సూచించారు. దుష్టశక్తులు, అరాచక శక్తులు సముద్ర మార్గాన మన రాష్ట్రంలోకి, మన జిల్లాలోని తీరప్రాంతాలలో సముద్ర మార్గం ద్వారా వచ్చి వారి అరాచక, అక్రమ కార్యకలాపాలు చేసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పోర్టు పరిసర ప్రాంతాలలోని పరిశ్రమలు, యూనిట్ల నిర్మాణాలలో వినియోగించే కాంట్రాక్ట్ లేబర్ వర్కర్స్ విషయంలో వారి యాంటిసిడెన్స్ వెరిఫికేషన్ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, పోలీసులతో సమన్వయం, సమాచారం మార్పిడి అవసరం ఎంతైనా ఉందని డిసిఐఓ శిరీష తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్ నాగభూషణరావు, అదనపు ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ మధుసూదన్ రావు, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ తిరుపతి సూపరింటెండెంట్ శ్యాంసుందర్ రెడ్డి, కోస్ట్ గార్డ్ అధికారి బేగ్, డిఎస్పి గిరిధర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, వేణుగోపాల్ రెడ్డి, ఇండియన్ నేవీ నుండి కోస్టల్ సెక్యూరిటీ అధికారి ప్రతాప్ రెడ్డి మాయాన్క్ శర్మ, పోర్ట్ సి ఐ ఎస్ ఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రానున్న జనవరి 2025 నెలలో మూడు రోజుల పాటు నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహణకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్






**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,డిసెంబర్ 21:**

రానున్న జనవరి 2025 నెలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు వారి విధులను, ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జనవరిలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకల నిర్వహణపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్ లతో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కమిటీ చైర్మన్ హెూదాలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారని ఘనంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఉత్సవం గురించి సోషల్ మీడియా తదితర వేదికల ద్వారా రాష్ట్ర దేశ ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల వారిని పలువురిని భాగ స్వామ్యం చేసి ఘనంగా పండుగ వాతావరణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ ముంబై, శ్రీ సిటీ వంటి తదితరులను కూడా భాగస్వామ్యం చేయడం జరుగుతున్నదనీ అన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నిర్వహణ ఐదు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని నేలపట్టు పక్షుల అభయారణ్యం, అటకానితిప్ప షార్ సమీప రహదారిలో, బీవీ పాలెం పులికాట్ సరస్సు, ప్రభుత్వ జూనియర్ కళాశాల సూళ్లూరుపేట, శ్రీ సిటీ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, వివిధ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సదరు ప్రాంతాలలో ఇంచార్జి అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని విస్తృతమైన ఏర్పాట్లపై అధికారులకు సిబ్బందికి విధుల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఇందు కొరకు సదరు ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాలలో రహదారుల మరమ్మత్తులు, పరిశుభ్రత, వేదిక ఏర్పాటు, బందోబస్తు, త్రాగు నీరు, మీడియా, మెడికల్ క్యాంపు ఏర్పాట్లు, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక తయారుచేసి అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మత్స్య శాఖ అధికారులు పులికాట్ సరస్సు నందు బోటు ప్రయాణానికి అవసరమైనన్ని బోట్లు, ట్రిప్పులు ఎన్ని నిర్వహిస్తారు అని ప్రణాళిక ఏర్పాటు, విధుల కేటాయింపు, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, రోప్ తదితర సామాగ్రి అందుబాటుతో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా బోటు ప్రయాణంలో అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టి, పర్యవేక్షించాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు వారి శాఖకు చెందిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే త్వరితగతిన సమర్పించి ఆమోదం పొంది పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, డిఎఫ్ఓ, జిల్లా పర్యాటకశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసి ఈఈ సుబ్రమణ్యం, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా ?

సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది. అదే సందర్భంలో మీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్ళడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయనిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం.

ఉత్తేజిత దినపత్రిక

# త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం



అమరావతి: త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# తేమశాతంలో తేడా వస్తే చర్యలు తప్పవు : సీఎం నారా చంద్రబాబునాయుడు



అమరావతి, డిసెంబర్ 20 (ఆర్ఎన్ఎ): తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని.. కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రొడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

# అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు : నారా భువనేశ్వరి

**అమరావతి:** అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లాలోని కుప్పంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం ఆమె పర్యటన కొనసాగింది. వనగుట్టపల్లిలో రచ్చబండ వద్ద మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నా క్యాంటీన్లతో పేదలకు అన్నం పెడుతున్నామని, పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని, కుప్పాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తామని నారా భువనేశ్వరి అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ హయంలో రాష్ట్రంలో ఇండస్ట్రీలు భయపడి అన్నీ వెనక్కి వెళ్ళిపోయాయని, చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత ఇప్పుడిప్పుడే పరిశ్రమలు వస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమం చేస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్థికంగా సహాయ సాకారం అందిస్తున్నామని తెలిపారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, వీధి దీపాలు, కాలువలు నూరు శాతం పూర్తి చేస్తారని తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరును అందుబాటులో తెస్తారని, రైతులు పండించే పంటల కోసం కార్గో ఎయిర్‌పోర్టు విమానాశ్రయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారని నారా భువనేశ్వరి చెప్పారు. వైఎస్సార్‌సీపీ హయంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు గంజాయి లేకుండా యావత్ ఆంధ్రప్రదేశ్‌లోని కమిటీ ఒకటి వేశారని తెలిపారు. కరువు రహితం అనేది ఆంధ్ర రాష్ట్రంలో విజన్ 2047 ప్రారంభించారని, ఆంధ్రప్రదేశ్ ప్రశాంతంగా.. రోల్ మోడల్‌గా చేసి ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో సంతోషంగా ఉండాలనే మంచి ఆలోచనతో.. ధ్యేయంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు. కుప్పం రుణం తీర్చుకుంటామని.. తమ కుటుంబం ఎప్పుడు ప్రజలకు కట్టుబడి ఉంటామని, టీడీపీ కార్యకర్తలను ఎప్పుడు మర్చిపోలేమని నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు.

## సరదాగా విద్యార్థులతో కాసేపు...

కుప్పం: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఇచ్చిన సమాధానాలలో కాసేపు సరదాగా, కాసేపు సీరియస్‌గా, ఇంకాసేపు గంభీరంగా ఆమె చాలా అంశాలు ప్రస్తావించారు. మిమ్మల్ని చూస్తుంటే నాకు నా కాలేజ్ డేస్ గుర్తుకొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా ఉండేదాన్ని. కానీ చదువుకుంటుండగానే నాకు చంద్రబాబుతో పెళ్లయిపోయింది. ఆ వయసులో నాకు ఏమీ తెలియదు. అయినా నామీద నమ్మకంతో నా భర్త చంద్రబాబు హెరిటేజ్ ఎండీని చేశారు. ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశా. ఇప్పుడీ స్థితికి చేరుకున్నా. ఎవరైనా సరే, కష్టపడనిదే విజయం ఊరికే రాదు. నా హీరో చంద్రబాబు. ఆయన విజనరీ నాకు ఆదర్శం. భార్యాభర్తల్లో ఎవరైనా ఎదగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి తప్పనిసరిగా. ఆయన నాకిచ్చే సమయం ఉదయం 8.30 గంటలకు. తర్వాత ఆయన తన బాధ్యతల్లో మునిగిపోతారు. ఏదైనా అవసరమై ఫోన్ చేయాలన్నా, పీఏకి చేయాల్సిందే. ఆయన ఫోన్ ఎత్తరు. నేను లోకేశ్ విషయంలో చాలా స్ట్రిక్ట్. నన్ను హిట్లర్ అని పిలిచేవాడు. తన స్నేహితులకు కూడా అలాగే చెప్పేవాడు. చంద్రబాబు రాష్ట్రంకోసం, ప్రజలకోసం పనిచేస్తుంటే సింగిల్ మదర్‌గా పెంచానేమో, లోకేశ్‌ను చాలా క్రమశిక్షణలో పెట్టేదాన్ని. నాడు, నేడు రాజకీయాల్లో ఒక తేడా ప్రధానంగా కనిపిస్తోంది. ఒకప్పుడు లీడర్‌కు అనుచరులు పూర్తి విశ్వాసంగా ఉండేవారు . నేడు ఆ విశ్వాసం, బాధ్యత తగ్గిందనిపిస్తోంది. లోకేశ్ బాబు ప్రజలకు న్యాయం చేస్తాడు. నేను హామీ ఇస్తున్నా. నేను సినిమాలు చాలా తక్కువ చూస్తా. బాలయ్య మూవీలో ఏది నచ్చిందంటే చెప్పలేను. చూసినంతలో సమరసింహారెడ్డి నచ్చిందని చెప్పవచ్చు. డైలాగ్స్ నాకు రావు. అయినా వచ్చినంత చెబుతాను. ఒకేవైపు చూడు, మరోవైపు చూడబాక అనే డైలాగ్. ఏ విషయంలోనైనా ఫోక్సడ్‌గా ఉండాలి. అప్పుడు విజయం వరిస్తుంది. అదే ఈ డైలాగ్‌లో చెప్పారేమో. నేను హైలెవల్ పర్ఫెక్షనిస్టుగా ఉండాలనుకుంటా. అంటే ఏ చిన్న లోపమూ కనిపించకూడదు. ఈ క్రమంలో చాలా అలసిపోతా. ధ్యానం నా స్ట్రెస్ బస్టర్. ఉదయం, సాయంత్రం మెడిటేషన్ చేస్తా. ఇంకా మనవడున్నాడు నాకు. వాడితో టైం స్పెండ్ చేస్తే కూడా ఒత్తిడి తగ్గిపోతుంది. వాడికి అయిదు సంవత్సరాలు వచ్చేవరకు నా మాట వినేవాడు. ఇప్పుడు నేను ఏం చెప్పినా వినడంలేదు. నాతో ఫైటింగ్ ఎక్కువ. ఎందుకొచ్చిన గొడవని వాడి మాట వినడం అలవాటు చేసుకున్నా. నాకు మ్యాథ్స్ ఇష్టం లేదు. హిస్టరీ ఇష్టం.



కాలేజీ డేస్.. వ్యక్తిగత విషయాలు పంచుకున్న నారా భువనేశ్వరి

విద్యార్థుల ముఖాముఖిలో నారా భువనేశ్వరి

# విచారణకు హాజరైన దువ్వాడ శ్రీనివాస్



**శ్రీకాకుళం** : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురితో కలసి పోలీసుల విచారణకు హాజరయ్యారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై దువ్వాడ అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అతనిపై స్థానిక జనసేన నేతలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదైంది. నవంబర్ 18 న కేసు నమోదు చేసిన టెక్కలి పోలీసులు.. దువ్వాడకు 41 ఏ నోటీసులు ఇచ్చి.. విచారణకు రావాలని పేర్కొన్నారు. దీంతో దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం మధురితో కలిసి విచారణకు వచ్చారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేతలపై అనేక కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు షాక్ ఇచ్చారు. విచారణకు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు 41ఏ నోటీసులు జారీ చేసింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్‌పై జనసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో స్పందించిన పోలీసులు.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దువ్వాడ శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా తాను భయపడేది లేదన్నారు. టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడ్డారని, వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తన కారుకు కూడా నిప్పంటించారని, చంపేస్తామని బెదిరించారని వ్యాఖ్యానించారు. జనసేన కార్యకర్తల ఆగడాలపై తాను పోలీస్ స్టేషన్‌లో సాక్షాలతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంపై దువ్వాడ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలకు పోలీసులు ఇప్పుడు 41ఏ నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దువ్వాడ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

# తిరుమల విజన్-2047.. ప్రతిపాదనలు ఆహ్వానించిన టీటీడీ




తిరుమల,స్వర్ణాంధ్ర విజన్-2047 కి అనుగుణంగా తిరుమల విజన్-2047అభివృద్ధి పర్యావరణ నిర్వహణ వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047
ఈ లక్ష్యం కోసం ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీ విడుదల.తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసిన సీఎం చంద్రబాబుతిరుమల విజన్-2047. ప్రతిపాదనలు ఆహ్వానించిన టీటీడీస్వర్ణాంధ్ర విజన్-2047 కి అనుగుణంగా తిరుమల విజన్-2047,అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047ఈ లక్ష్యం కోసం ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీ విడుదల తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసిన సీఎం చంద్రబాబు'స్వర్ణాంధ్ర విజన్ ? 2047 కి అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం టీటీడీ ప్రతిపాదనలను ఆహ్వానించింది. పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో తిరుమల విజన్-2047 ను టీటీడీ ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీని విడుదల చేసింది.ఇటీవల తిరుమలలో జరిగిన సమావేశంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసింది. ఇదే కాకుండా స్వర్ణాంధ్ర విజన్-2047'కి అనుగుణంగా తిరుమలలో కూడా అభివృద్ధి పనులు చేసేందుకు టీటీడీ సిద్ధమైంది.తిరుమల అభివృద్ధిలో సంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందుచూపుతో భక్తులకు సౌకర్యాలు, వసతిని మెరుగుపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.

విజన్ డాక్యుమెంట్-2047 లక్ష్యాలు

ఆధునిక పట్టణ ప్రణాళిక నిబంధనలను అనుసరిస్తూ తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలు చేయడం.

ఉత్తమమైన ప్రణాళికలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యత ఇవ్వడం.

ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టీటీడీ ప్రయత్నిస్తుంది.

తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుండి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోంది.

తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడం.

ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం.


తిరుమలలోని పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి భవిష్య వ్యూహాలను రూపొందించడం.

# కొరియర్‌లో డెడ్‌బాడీ

## పశ్చిమగోదావరి జిల్లాలో కలకలం


**పశ్చిమగోదావరి:** పశ్చిమగోదావరి జిల్లాలో ఓ పార్సిల్ కలకలం సృష్టించింది. సాధారణంగా పార్సిల్‌లో ఏమైనా వస్తువులు వస్తాయి కానీ పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి మండలం గండిలో మాత్రం ఓ పార్సిల్‌లో మృతదేహం వచ్చింది. ఇది చూసిన వారు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. గండిలో పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్ బాడీ వచ్చింది. జగనన్న కాలనీలో ఇంటిని నిర్మిస్తున్న సాగి తులసి అనే మహిళకు ఈ పార్సిల్ వచ్చింది. ఇంటి సామగ్రితో పాటు పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్‌బాడీ రావడంతో తీవ్ర సంచలనంగా మారింది. ఈ పార్సిల్ రాజమండ్రి క్షత్రియ పరిషత్ నుంచి వచ్చినట్లు సమాచారం. సాగి తులసి నిర్మిస్తున్న ఇంటికి సామగ్రిని రాజమండ్రి క్షత్రియ పరిషత్ నిర్వాహకులు సరఫరా చేస్తుంటారు. ఆ మహిళకు ఇంటి సామాన్లను ఓ ఆటో డ్రైవర్ తీసుకుని వచ్చాడు. ఆ తర్వాత అతను తులసికు ఫోన్ చేసి ఇంటికి సంబంధించిన వస్తువులు వచ్చాయని ఫోన్ చేసి తెలిపాడు. సదరు మహిళ ఆ సామాన్లను తీసుకుంది. శుక్రవారం ఉదయం ఆ వస్తువులను తెరవగానే ఒక్కసారిగా షాక్‌కు గురి అయింది. ఆ పార్సిల్‌లో వ్యక్తి మృతదేహం చూసి భయపడిపోయింది. అక్కడున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ పార్సిల్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ పార్సిల్ ఎక్కడి నుంచి వచ్చింది. పార్సిల్ తెచ్చిన సదరు వ్యక్తి కదలికలపై సైతం పోలీసులు నిఘా పెట్టారు. ఆవ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఈ పార్సిల్‌పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# పొగతో విద్యార్థుల అవస్థలు



జగిత్యాల :జగిత్యాల న్యాక్ కేంద్రం సమీపంలో పట్టణం నుంచి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు పొగతో విద్యార్థులు నూకపల్లి సమీపంలోని డంపింగ్ యార్డు తో అవస్థలు పడుతున్నారు.జగిత్యాల పట్టణం నుంచి సేకరించే చెత్తను నూకపల్లి సమీపంలోని డంపింగ్ యార్డులో వేస్తున్నారు. చెత్త నుంచి ఎరువును తయారు చేయాల్సి ఉండగా కాల్చుతుండగా పొగతో సమీప ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. న్యాక్ కేంద్రంలో 100 మంది విద్యార్థులు శిక్షణ పొందుతుండగా పొగతో ఇబ్బంది పడుతున్నారు.. రెండు రోజుల కిందట ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. చెత్తను కాల్చకుండా ఎరువు తయారు చేయాలని వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలి అని అధికారులని సమీప ప్రజలు మరియు విద్యార్థులు కోరుతున్నారు.

# భారత్‌కు ట్రంప్ బెదిరింపు!



కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. ఆయనలో బెధిరింపు దోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది.

ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు.

ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు.

అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్ఎఫ్ఏపి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది.

ఉత్తేజిత దినపత్రిక



# హామీలు మరిపించటానికే తప్పుడు కేసులు

**కేటీఆర్‌పై చిల్లర కేసు.. విచారణలో అన్ని తెలుతాయ్ : జగదీశ్‌రెడ్డి**



**హైదరాబాద్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫార్ములా వన్ రేసుపై సమాధానం చెప్పడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పారు. చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని, దమ్ము లేదా..? అని ఆయన ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, మహిళా సమస్యలపై అసెంబ్లీలో చర్చనే లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అప్పు నాలుగు లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా వన్‌పై చర్చ కచ్చితంగా జరగాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో 1.2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీన్నిబట్టి వాళ్ళ ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తారని అన్నారు. అసత్యాలతో బీఆర్ఎస్ పార్టీని బయపెట్టలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిలదీస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. ఫార్ములా వన్‌పై తప్పక అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బడే భాయ్, చోటే భాయ్ ఒకే లైన్‌లో ఉన్నారని ఆరోపించారు.

# ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే.. : తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు. శాసనసభలోతమ దళిత ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించారని ఆయన ఆరోపించారు. సభ రికార్డులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము అన్ని విధాల సభకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా?

ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్కకు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవ డానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు!



ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా!

మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీ కి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడింది ఆట, పాడింది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

# కేసులు ఉపసంహరించుకునే వరకూ పోరాడుతాం : మధుసూదనాచారి



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకునే వరకు పోరాడుతామని మండలిలో విపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసు తీవ్రంగా నిరసన తెలుపుతున్నామని, దానిపై సభలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, కేటీఆర్ తన శక్తి మేరకు ప్రపంచ స్థాయి ఫార్ములా-ఈ రేస్ హైదరాబాద్ తెచ్చారని వెల్లడించారు. శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారన్నారు. మొదటి రేసు విజయవంతమైందని, రెండో రేసుని ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. హైదరాబాద్‌ను సర్వనాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ఇప్పటికే కేటీఆర్ అన్ని వివరాలు చెప్పారని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. చాలా పారదర్శకంగా చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతునందుకే ఈ అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం కొనసాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదని చెప్పారు. ఎలాంటి కేసులైన ధైర్యంగా ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. కేటీఆర్‌ప పెట్టిన కేసు అక్రమమని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ రేస్ తెచ్చారని తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ ఇమేజ్ మరింత పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ తెచ్చారని చెప్పారు. కేటీఆర్ మీద కేసులు పెట్టడం కాదని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

# తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు




హైదరాబాద్: తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ. 54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయం త్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ. 54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐపీసీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ. 10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

**న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్**



**హైదరాబాద్,:**ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు. ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

# అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ**

హైదరాబాద్: అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.



# పాత పన్ను విధానం ఎంచుకోవాలా?

ఆదాయపు పన్ను చెల్లించే వారికి అలర్ట్. వివిధ పెట్టుబడుల ద్వారా పన్ను మినహాయింపులు పొందేందుకు పాత పన్ను విధానంలోనే కొనసాగాలని భావిస్తున్నారా? అయితే, పాత పన్ను విధానంలో ఐటీఆర్ ఫైల్ చేసే ముందు ఈ ఫామ్ నింపడం మర్చిపోవద్దు. ఇటీవలే ఐటీ శాఖ కీలక మార్పులు చేసింది. అవేంటో తెలుసుకోండి. ఆదాయపు పన్నుకు సంబంధించి రిటర్న్స్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే చాలా మంది తమ ఆదాయం దానిపై పన్నులు, మినహాయింపుల లెక్కలు వేసుకునే ఉంటారు. ఇలా లెక్కలు వేసుకున్నప్పుడు పాత పన్ను విధానంలోనే ఎక్కువ ట్యాక్స్ బెనిఫిట్స్ ఉన్నట్లు గుర్తించారా? దీంతో పాత పన్ను విధానంలోనే కొనసాగాలని నిశ్చయించుకున్నారా? అయితే, ఈ ఓల్డ్ ట్యాక్స్ రేజిమ్ లో బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకునేందుకు మీరు అదనపు ప్రొసీజర్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అ ప్రాసెస్ ఎంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కోసం గత వారమే ట్యాక్స్ రిటర్న్ ఫామ్స్ నోటిఫై చేసింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. ఐటీఆర్-1, ఐటీఆర్-2, ఐటీఆర్-3, ఐటీఆర్-4 ఫామ్స్ విడుదల చేసింది. వీటిలో కొన్ని మార్పులు చేస్తూ ట్యాక్స్ మినహాయింపుల క్లెయిమ్స్‌కి సంబంధించి కొన్ని అదనపు వివరాలు అడుగుతూనే అసెస్మెంట్ ఇయర్ 2024-25 సంబందించి డిఫాల్ట్‌గా కొత్త పన్ను విధానమే ఉంటుందని పేర్కొంది. అయితే, మీరు పాత పన్ను విధానానికి మారాలనుకుంటే ముందుగా ఓ ఫామ్ నింపాల్సి ఉంటుంది. అదే ఫామ్-10. ఈ కొత్త ఫామ్ నింపినప్పుడే పాత పన్ను విధానంలోకి మారే అవకాశం ఉంటుంది.



అయితే, ఫామ్-10ఐఈఏ పై ఐటీ విభాగం నుంచి పూర్తి స్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఫామ్ ఎవరు నింపాలి? ప్రతి ఒక్కరు ఈ ఫామ్ ఫిల్ చేయాల్సిందేనా? లేక వ్యాపారస్తులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు మాత్రమే ఈ ఫామ్ నింపాలా అన్నదానిపై క్లారిటీ లేదు. ఐటీ రిటర్న్స్ ఫామ్స్ నోటిఫై చేస్తున్న క్రమంలో ఐటీ శాఖ కొన్ని మార్పులు చేసింది. పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడం సహా కొత్త పన్ను విధానం నుంచి పాత దాంట్లోకి మారాలనుకునే ట్యాక్స్ పేయర్స్ ప్రత్యేకంగా ఓ కొత్త ఫామ్ నింపాల్సి ఉంటుంది. ఈ ఫామ్ నింపడం మర్చిపోతే.. వారి ఐటీఆర్ కొత్త పన్ను విధానం ద్వారానే లెక్కలోకి తీసుకుని మినహాయింపులు ఇవ్వనుంది ఐటీ శాఖ. పాత పన్ను విధానం ఎంచుకున్నా ఫామ్-10ఐఈఏ ఇవ్వకపోతే కొత్త పన్ను విధానంలోనే ఉన్నట్లు లెక్క అని గుర్తుంచుకోవాలి. ఫామ్-10ఐఈఏ ద్వారా ట్యాక్స్ పేయర్స్ వివరాలు అంటే.. వారి పర్మనెంట్ అకౌంట్ నంబర్ పాన్, ట్యాక్స్ స్టేటస్ (వ్యక్తిగత, హిందూ అవిభాజ్య కుటుంబం), అలాగే ఏవైనా ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ ద్వారా ట్యాక్స్ బెనిఫిట్స్ ఉంటే అవి తెలియజేయాల్సి ఉంటుంది. అలాగే మీరు కొత్త పన్ను విధానం, పాత పన్ను విధానంలో ఎన్ని సార్లు మారారు అనే హిస్టరీ సైతం తెలియజేయాలి. అలాగే ట్యాక్స్ ఫైలింగ్ డెడ్‌లైన్ జులై 31లోపే ఈ ఫామ్ సబ్మిట్ చేయాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. బిలేటెడ్ ఐటీఆర్‌కి డిసెంబర్ 31 వరకు అవకాశం ఉన్నా.. జులై 31 తర్వాత ఫామ్-10ఐఈఏ ఇవ్వడం కుదరదు. దీంతో కొత్త పన్ను విధానం ప్రకారమే మినహాయింపులు క్లెయిమ్ చేయాల్సి ఉంటుంది.



# ఇన్వెస్టర్లకు పండగే.. రికార్డు గరిష్టానికి ఎస్‌బీఐ షేరు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్‌లో ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ ప్రస్తుతం స్వల్ప లాభాల్లో ఉన్నాయి. మార్కెట్లు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ కొన్ని స్టాక్స్ మాత్రం ఇన్వెస్టర్లకు లాభాల పంట పండిస్తు న్నాయి. వాటిల్లో ఎస్‌బీఐ ఒకటి. తాజాగా రికార్డు స్థాయి గరిష్టాలను తాకిందీ షేరు. ఆ వివరాలు చూద్దాం. భారత్‌లోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు వరుసగా పుంజుకుంటున్నాయి. ఫిబ్రవరి నెలలో ఇటీవలి కాలంలో లేనంతగా పెరగడం విశేషం. 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో బలహీన ఫలితాలు ప్రకటించినప్పటికీ ఈ షేరు పెరుగుతూనే ఉండటం గమనార్హం. ఇవాళ కూడా 1.80 శాతం లాభంతో ప్రస్తుతం రూ. 756.75 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 2 శాతానికిపైగా పెరిగి రూ. 760 వద్ద జీవన కాల గరిష్టాల్ని తాకడం విశేషం. ఎస్‌బీఐ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 6.75 లక్షల కోట్లుగా ఉంది. ఇటీవలే ఎస్‌బీఐని ఎం-క్యాప్ విషయంలో ఎల్ఐసీ దాటిన సంగతి తెలిసిందే. ఎస్‌బీఐ షేరు ఈ ఒక్క ఫిబ్రవరి నెలలోనే 18 శాతానికిపైగా పుంజుకుంది. 2022 జనవరి నెల తర్వాత ఒక నెలలో ఎస్‌బీఐ షేరు ఇంతలా పెరగడం ఇదే తొలిసారి. గతేడాది డిసెంబర్ నుంచి చూస్తే రెండు నెలల వ్యవధిలోనే 33 శాతం పెరిగింది. దీంతో గణనీయ స్థాయిలో వృద్ధి సాధించిందని చెప్పొచ్చు.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తర్వాత రూ.6 లక్షల కోట్ల మార్కెట్ విలువ దాటిన ప్రభుత్వ రంగ కంపెనీగా అవతరించింది. ఈ స్టాక్ ఇంకా ఇన్వెస్టర్లకు ఆకర్షణీయంగానే కనిపిస్తుందని చెబుతున్నారు నిపుణులు. అప్‌వర్డ్ ట్రెండ్ కొనసాగుతుందని అంటున్నారు. దీంతో ఈ షేరులో కొనుగోళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. పలు బ్రోకరేజీ సంస్థలు కూడా ఎస్‌బీఐ షేరు టార్గెట్ ప్రైస్ ఇంకా పెంచుతున్నాయి. దిగ్గజ బ్రోకరేజీ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ తాజాగా ఎస్‌బీఐ వృద్ధి అంచనాల్ని పెంచింది. ఇప్పటికే బై రేటింగ్ ఇచ్చి.. రూ. 860 ని టార్గెట్ ప్రైస్‌గా పేర్కొంది. ఈ స్టాక్ ప్రస్తుత ధరతో పోలిస్తే టార్గెట్ ప్రైస్ దాదాపు 15 శాతం ఎక్కువగా ఉంది. ఎస్‌బీఐ స్టాక్ గత 5 రోజుల వ్యవధిలో 7 శాతానికిపైగా పెరిగింది. నెలలో 18 శాతం, 6 నెలల్లో 34 శాతం పుంజుకుంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే 18 శాతానికిపైగా, ఏడాది వ్యవధిలో 40 శాతం పెరిగింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 760 కాగా.. కనిష్ట విలువ రూ. 501.55 గా ఉంది.
దేశీయ స్టా మార్కెట్లు ఈ సంవత్సరం ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ ప్రస్తుతం ఈ వార్త రాసే సమయంలో 200 పాయింట్లకుపైగా పెరిగి 72 వేల మార్కు ఎగువన ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 70 పాయింట్ల లాభంతో 21 వేల 900 మార్కు పైన కొనసాగుతోంది. ఎం అండ్ ఎం, బీపీసీఎల్, ఓఎన్‌జీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ రాణిస్తుండగా.. అపోలో హాస్పిటల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంకు, బ్రిటానియా, నెస్లే డీలాపడ్డాయి.

# ఐపీఓకు వస్తోన్న ప్రముఖ ఐటీ కంపెనీ..




ఈ నెలలో స్టాక్ మార్కెట్లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతోంది. ప్రముఖ ఐటీ కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ తేదీలు ఖరారు చేసింది. ఈ క్రమంలో ఎప్పటి వరకు ఉంటుంది, జీఎంపీ ఎంత? అనే వివరాలు తెలుసుకుందాం. ఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఐటీ సేవలు అందిస్తోన్న ప్రముఖ టెక్ కంపెనీ ఎస్కోనెట్ టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఐటీ రంగం నుంచి వచ్చే ఐపీఓలకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన ఉంటుంది. దీంతో ఈ కంపెనీ ఐపీఓపై భారీ అంచనాలే ఉన్నాయని చెప్పవచ్చు. ఈ వారం స్టాక్ మార్కెట్లలో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగనుంది. వాటిల్లో ఈ టెక్ కంపెనీ ఐపీఓకు మంచి డిమాండ్ ఉండనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో ఎస్కోనెట్ టెక్నాలజీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ తేదీలు, జీఎంపీ ఎంత? అనే వివరాలు ఓసారి పరిశీలిద్దాం. తేదీలు, ధరల శ్రేణి ఇదే... ఎస్కోనెట్ టెక్నాలజీస్ కంపెనీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 16వ తేదీ శుక్రవారం రోజున ప్రారంభం కానుంది. ఇన్వెస్టర్లు ఫిబ్రవరి 20వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ ఐపీఓ ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ. 81-84 గా నిర్ణయించింది. గరిష్ఠ ధర రూ. 84 వద్ద సుమారు రూ. 28.22 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది ఈ ఐటీ కంపెనీ. రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐపీఓ షేర్ల అలాట్మెంట్ ఫిబ్రవరి 21వ తేదీన పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 23వ తేదీన ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్ ఫారంలో లిస్టింగ్ అవుతుంది. రూ. 28.22 కోట్ల ఇష్యూలో 33.6 లక్షల తాజా షేర్లను జారీ చేస్తోంది ఎస్కోనెట్ టెక్ కంపెనీ. యాంకర్ ఇన్వెస్టర్లకు 9.53 లక్షల షేర్లు కేటాయించింది. 1.76 లక్షల షేర్లు మార్కెట్ మేకర్ల కోసం కేటాయించగా.. 4.78 లక్షల షేర్లు అధిక సంపద గలవారి కోసం, 6.36 లక్షల షేర్లు అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు కేటాయించారు. 11.15 లక్షల షేర్లు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించారు. జీఎంపీ ఎంతంటే..?,... ఎస్కోనెట్ టెక్నాలజీస్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ఒక్కో షేరుకు 36.90 శాతంగా ఉంది. దీని ప్రకారం ఇష్యూ ధర కంటే 36.90 శాతం ఎక్కువ ధరతో లిస్టింగ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఒక్కో షేరు ధర రూ. 115 స్థాయిలో లిస్టింగ్ కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే జీఎంపీ మార్కెట్ పరిస్థితులను బట్టి మారుతుంది. ఐపీఓ గడువు ముగిసే నాటికి పెరగవచ్చు లేదా తగ్గొచ్చు. ఎస్కోనెట్ టెక్నాలజీస్ 2012లో ప్రారంభించారు. ఢిల్లీలో హెడ్ ఆఫీసు ఉంటుంది. హై-ఎండ్ సూపర్ కంప్యూటింగ్ సొల్యూషన్స్, డేటా సెంటర్ సౌకర్యాలను అవుట్ సోర్స్ ప్రాతిపదికన అందిస్తోంది.

# మరో టెక్ కంపెనీ వార్నింగ్..

దేశీయ ఐటీ దిగ్గజాలు ఒక్కొక్కటిగా ఉద్యోగులకు అల్టిమేటం జారీ చేస్తున్నాయి. మొన్న టీసీఎస్.. ఇవాళ మరో టెక్ కంపెనీ వర్క్ ఫ్రమ్ ఆఫీస్ పై వార్నింగ్ ఇచ్చాయి. ఆఫీసులకు రావాల్సిందేనని స్పష్టం చేశాయి. దేశీయ ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీసు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పూర్తి స్థాయిలో ఉద్యోగులను ఆఫీసులకు రప్పించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉద్యోగులకు ఫైనల్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉద్యోగులు కచ్చితంగా వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ఆదేశించింది. ఇప్పుడు మరో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ సంస్థ హెచ్‌సీఎల్ టెక్ అదే దారిలో నడుస్తోంది. ఉద్యోగులు వారానికి మూడు రోజులు కచ్చితంగా ఆఫీసులకు రావాలని ఆదేశించిం ది. ఎవరైనా ఈ ఆదేశాలను పాటించకపోతే వారిపై క్రమ శిక్షణా చర్యలు తీసుకంటామని వార్నింగ్ ఇచ్చింది. హెచ్‌సీఎల్ టెక్ తాజా ఆదేశాలు ఫిబ్రవరి 19, 2024 నుంచి అమలులోకి వస్తాయని కంపెనీ తెలిపింది. అంటే ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి మూడు రోజులు ఆఫీసుల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగులు ఆఫీసులకు రావాలని ఆదేశించాయి. ఇప్పుడు వాటి దారిలోనే ఈ హెచ్‌సీఎల్ టెక్ సైతం నడుస్తూ ఉద్యోగులకు వార్నింగ్ ఇచ్చింది. ఇన్ఫోసిస్ ఉద్యోగులు నెలలో కనీసం 10 రోజులు ఆఫీసులకు రావాల్సి ఉంటుంది.

# ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం..



దేశంలోని రాజకీయ పార్టీలకు అందే విరాళాల్లో ఎక్కువ శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఉంటున్నాయి. దీంతో ఎవరు ఈ విరాళం ఇచ్చారనేది మాత్రం బయటకు తెలియదు. దీనిపై పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్న వేళ.. బాండ్ల చెల్లుబాటుపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పును వెల్లడించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇది రాజకీయ పార్టీలకు ఓ రకంగా ఇబ్బంది కరమైందే. కానీ, సర్వోన్నత న్యాయస్థానం ఏకాభిప్రాయంతో తీర్పును వెలువరించడం శుభ పరిణామం.
రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందే ఎలక్టోరల్ బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆర్టికల్ 19 (1)(ఏ)తో పాటు సమాచార హక్కు చట్టానికి ఇవి విఘాతం కల్గిస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో గతేడాది నవంబరులోనే విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, గురువారం నాడు తీర్పు వెలువరించింది. 2019 నుంచి ఎలక్టోరల్ బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని కోరింది.
ఇది ఓ విధంగా ప్రాథమిక హక్కులకు ఉల్లంఘనేనని ధర్మాసనం పేర్కొంది. నలధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వ్యాఖ్యానించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు క్విడ్ ప్రోకోకు దారితీస్తుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విరాళాలు అందజేసిన వారి వివరాలను రహస్యంగా ఉంచడం సమంజసం కాదని తెలిపింది. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళం ఇచ్చారో తెలియాల్సిన ఆవశ్యకత ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ పథకాన్ని నిలిపివేసిన సుప్రీంకోర్టు.. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాలని సూచించింది. ఎన్నికల కమిషన్‌లు, సెబీలు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఆదేశించింది. మార్చి 31 నాటికి ఈ వివరాలను పెట్టాలని స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఏకగ్రీవ నిర్ణయాన్ని వెలువరించింది. 'మేము ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చాం... నేను, జస్టిస్ సంజీవ్ ఖన్నా వేర్వేరు అభిప్రాయం తెలిపినా.. చివరికి ఇద్దరం ఒకే నిర్ణయానికి వచ్చాయి. తార్కికంలో స్వల్ప వ్యత్యాసం ఉంది' అని భారత ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. వ్యాపార ప్రయోజనాల కోసం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని, పాలక పార్టీలకు అనుకూలంగా లేదా క్విడ్ ప్రోకోకు దారితీసే ముప్పుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై విచారణ సందర్భంగానే కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉదాహరణకు ఏ అనే కేవైసీ కలిగిన వ్యక్తి పేరుతో బీ అనే వ్యక్తి ఓ పార్టీకి రూ.100 కోట్ల విరాళం ఇస్తే, అతడు దాని కోసం సదరు వంద కోట్లను ఒక్కొక్కరి నుంచి కోటి చొప్పున సేకరిస్తే ఇది అక్రమం అవుతుంది కదా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అంతేకాదు, కేవైసీ కలిగిన ఖాతాదారుల ద్వారా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయించడం, అసలు దాతలు అజ్ఞాతంలో ఉండటం వల్ల రాజకీయ పార్టీలతో వారి క్విడ్ ప్రోకోకు సంబంధించి ఎలాంటి ప్రశ్నలు తలెత్తవని ధర్మాసనంలో న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. అలాగే ఈ విరాళం ఎక్కడి నుంచి వచ్చిందనేది రాజకీయ పార్టీకి తెలుస్తుందని, ప్రజలకు మాత్రమే తెలియదని సీజే చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు.

# ఒకరినొకరు చూసుకుంటూ.. చేతిలో చేయివేసి.. తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని దంపతులు

నొప్పిలేకుండా, సంతోషకరంగా.. సులభమైన మరణం కారుణ్య మరణం. శరీరం, ఆత్మ ఆధ్యాత్మిక భావనను వేరు చేసే దానిని కారుణ్య మరణంగా 17 వ శతాబ్దంలో ప్రచారంలోకి వచ్చింది. విపత్కర పరిస్థితుల్లో తమంతట తాము మరణాన్ని కోరుకునేందుకు కొన్ని దేశాలు చట్టబద్ధత చేశాయి. తాజాగా, దీనిని ఉపయోగించి మాజీ ప్రధాని దంపతులు తుదిశ్వాస విడిచారు. చేతిలో చేయి వేసి.. ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ ప్రాణాలు విడిచారు. వీరిద్దరూ కారుణ్య మరణం ద్వారా తిరిగిరాని లోకాలకు చేరుకున్నారు.
70 ఏళ్ల పాటు కలిసి జీవించిన ఆ దంపతులు.. మరణంలోనూ వీడిపోలేదు.. చివరి ఘడియాల్లోనూ చేతిలో చేయివేసి.. ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకుంటూ ప్రాణాలను వదిలారు. ప్రేమికుల దినోత్సవానికి కొద్ది రోజుల ముందే ఈ అమర ప్రేమికులు అనంతలోకాలకు తరలిపోయారు. నెదర్లాండ్ మాజీ ప్రధాని దంపతులు కారుణ్య మరణంతో మృత్యుఒడిలోకి చేరారు. మాజీ ప్రధాని డ్రైస్ వాన్ ఆగ్ట్, ఆయన సతీమణి యూజీనీ ఫిబ్రవరి 5న కన్నుమూశారు. 93 ఏళ్ల వయసులో అక్కడి చట్టం ప్రకారం కారుణ్య మరణాన్ని ఎంచుకొని, తుదిశ్వాస విడిచారు. దీంతో వీరి మధ్య 70 ఏళ్ల ప్రేమ బంధానికి ముగింపు పడింది.
మాజీ ప్రధాని మరణంపై ఆయన స్థాపించిన వాన్ ఆగ్ట్ క్లబ్ అనే హక్కుల సంస్థ ఓ ప్రకటన చేసింది. వీరి దాంపత్యం 70 ఏళ్ల పాటు అన్యోన్యంగా సాగిందని పేర్కొంది. '1977 నుంచి 1982 వరకూ ప్రధానిగా సేవలందించిన వాన్ ఆగ్ట్ 93వ పుట్టినరోజు జరుపుకొన్న మూడు రోజుల తర్వాత స్వగ్రామమైన నిజ్‌మెగెన్‌లో తన ప్రియమైన భార్య యూజీనీ చేతిలో చేయి వేసి, ఆమెతో పాటే మరణించారు.. ఆమె ఎప్పుడూ మై గర్ల్ అని సంబోధించేవారు.. ఎటువంటి అధికారిక లాంఛనాలు లేకుండా అంత్యక్రియలను నిర్వహిం చాం'అని ప్రకటించింది. ఇక, 2019లో బ్రెయిన్ హేమరేజ్ బారిన పడిన వాన్ ఆగ్ట్.. ఆ తర్వాత పూర్తిగా కోలుకోలేకపోయారు. ఈ క్రమంలో ఒకరిని విడిచి మరొకరు జీవించలేమని నిర్ణయించుకుని కారుణ్య మరణాన్ని ఎంచుకున్నారని ఆగ్ట్ క్లబ్



డైరెక్టర్ గెరాడ్ జోంక్‌మన్ చెప్పారు. కాగా, 2002లో డచ్‌లో కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేసిన తర్వాత అక్కడ ఇలాంటి కేసులు నాలుగు రెట్లు పెరిగాయి. 2022లోనే 8,720 మంది దీన్ని ఎంపిక చేసుకున్నారు. ఆ ఏడాది 26 జంటలు కోరుకుంటే ఇది 2023లో 58 జంటలకు పెరిగింది. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియాతో సహా అనేక ఆసియా దేశాలు కారుణ్య మరణానికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను సమర్థించాయి. ఈ ప్రాంతాలలో, నైతి క, మతపరమైన అంశాలను చట్ట పరమైన ఫ్రేమ్‌వర్క్‌లను ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. కారుణ్య మర ణాల చట్టబద్ధత కోసం చర్చలు, వాద నలు కొనసాగుతున్నప్పటికీ, చట్టపర మైన అడ్డంకులు వ్యక్తుల స్వయంప్రతి పత్తిని పరిమితం చేయడం, తరచూ అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు, వారి కుటుంబాలకు దీర్ఘకాలిక ఇబ్బం దులకు గురిచేస్తున్నాయి. వ్యక్తి చనిపోయేలా వైద్య చికిత్సను నిలిపివేయడాన్ని నిష్క్రియ కారుణ్య మరణం అంటారు. ఇది సాధార ణంగా ఒక వ్యక్తి జీవితాన్ని ముగించడానికి ప్రాణాం తకమైన ఇంజెక్షన్ ఇచ్చే కారుణ్య మరణానికి భిన్నంగా ఉంటుంది.

# వయాగ్రా తీసుకుని శృంగారం.. తీవ్రగాయాలతో వధువు మృతి


శృంగారాన్ని ఎక్కువ సేపు ఆస్వాదించేందుకు వయాగ్రా ను ఉపయోగిస్తారు. ఈ ట్యాబ్లెట్ వాడటం వల్ల సాధార ణం కంటే ఎక్కువ సేపు అంగస్తంభనలు ఉంటాయి. కానీ, వీటి వాడకం విషయంలో అవగాహన ఉండాలి. కానీ, కొత్తగా వివాహమైన ఓ యువకుడు.. భార్యను ఎక్కువ సేపు సంతోషపెట్టాలనే ఉద్దేశంతో ఆటవిక చర్య కు తెగబడ్డాడు. శోభనం రోజున కామోద్దీన మాత్రలు వేసుకుని సెక్స్‌లో పాల్గొన్నాడు. ఇది చివరకు ఆమె ప్రాణాలు పోయే స్థాయి వరకూ వెళ్లింది. వరుడు శోభనం రాత్రే వధువుకు చివర రాత్రి అయ్యింది. శోభనానికి ముందు వరుడు వయాగ్రా తీసుకుని శృంగారంలో పాల్గొనడంతో తీవ్రంగా గాయపడిన వధువు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ ప్రాణాలు కోల్పోయింది. అవగాన లేకుండా, అత్యంత బాధ్యతారా హిత్యంతో వ్యవహరించిన యువకుడు.. తన పశువాంఛ లతో ఆమె చావుకు కారణమయ్యాడు. తీవ్ర రక్తస్రావం, ఇన్‌ఫెక్షన్‌తో మూడు రోజుల పాటు బాధితురాలు మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. అత్యంత విషాదకర ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లో చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. హమీర్‌పూర్‌కు చెందిన ఇంజినీర్‌కు ఫిబ్రవరి 3న వివాహం జరిగింది. వధువు తీవ్ర గాయాలతో ఫిబ్రవరి 7న ఆస్పత్రిలో చేరగా.. ఫిబ్రవరి 10న చనిపోయింది. శోభనం రోజు కామోద్దీపనలు పెంచే వయాగ్రాను వేసుకున్న వరుడు.. బాధితురాలిపై రాక్షసంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె ప్రయివేట్ భాగాల్లో తీవ్ర గాయాలై.. ఆపై తీవ్ర ఇన్ఫెక్షన్‌తో అస్వస్థతకు గురైంది. ఈ నెల 7న ఆమెను కాన్పూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి 10న ఆమె చనిపోయింది. సామూహిక అత్యాచారం చేసినంత దారుణంగా బాధితురాలి పరిస్థితి ఉందని ఆమెకు చికిత్స అందించిన డాక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు లేని ఆ యువతికి.. ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆమె సోదరుడు వివాహాన్ని ఘనంగా జరిపించాడు. ఫిబ్రవరి 4న ఆమెను అత్తగారింటికి పంపించాడు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వయాగ్రా వేసుకుని, బలవంతంగా అసహజ శృంగారం చేశాడని ఆరోపించారు. వధువు సోదరుడు మాట్లాడుతూ.. 'ఫిబ్రవరి 7న నాకు ఫోన్ చేసిన అతడు మా సోదరిని తీసుకెళ్లిపోవాలని చెప్పాడు... మీ సోదరి ఏదో తీవ్రమైన వ్యాధితో బాధపడుతోందని ఆరోపించా డు.. ఆమె చికిత్స కోసం డబ్బు ఖర్చు చేయలేనని అన్నాడు.. ఆమె చికిత్సకు దాదాపు రూ.10 లక్షలు ఖర్చవుతుందని నిందితుడు అన్నాడు.. తరువాత, నేను ఆమెను కాన్పూర్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లాను.. అక్కడ మూడు రోజుల చికిత్స తర్వాత ఆమె మరణించింది' అని కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న వరుడు.. తన తల్లిదండ్రులతో కలిసి పరారయ్యాడు.

# ఒంటిపై వస్త్రం లేని సరస్వతీ విగ్రహం..

దేశవ్యాప్తంగా బుధవారం వసంత పంచమి పర్వదినంగా ఘనంగా జరుపుకున్నారు. జ్ఞానానికి ప్రతిరూపంగా కొలిచే సరస్వతి దేవిని ఈ రోజున పూజిస్తారు. చదువుల తల్లిగా పూజలందుకునే అమ్మవారి ఆశీస్సులుం టే విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని భావిస్తారు. అందుకే తమ పిల్లలకు ఆరోజున తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఈ క్రమంలో ఓ ప్రభుత్వ విద్యా సంస్థలో సరస్వతి దేవి పూజను నిర్వహించ గా.. అమ్మవారి విగ్రహ రూపంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై విద్యార్థులు నిరసనకు దిగారు. వసంత పంచమి సందర్భంగా ఓ ప్రభుత్వ కాలేజీలో నిర్వహించి న సరస్వతీ పూజపై తీవ్ర దుమారం రేగుతోం ది. పూజలో అచ్ఛాదనం లేకుండా ఉన్న అమ్మవారి విగ్రహాన్ని ఉంచడం అందుకు కారణం. సంప్రదాయంగా ధవళ వర్ణం చీరలో ఉండే అమ్మవారి విగ్రహాన్ని ఆరాధిస్తారు. దీంతో ఏబీవీపీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. హిందువుల మనోభావా లను దెబ్బతీసేలా సరస్వతి దేవిని అసభ్యంగా చిత్రీకరించారని మండిపడుతున్నారు. ఈ ఘటన త్రిపుర రాజధాని అగర్తలలోని ఓ ప్రభుత్వ కాలేజీలో చోటుచేసుకుంది. ఏబీవీపీ త్రిపుర యూనిట్ ప్రధాన కార్యదర్శి దివాకర్ ఆచార్జీ నాయకత్వంలో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కాలేజీలో సరస్వతీ దేవి విగ్రహాన్ని చాలా తప్పుగా, అసభ్యంగా మలచారని సమాచారం వచ్చింది' అని దివాకర్ ఆరోపించారు. కళాశాల అథారిటీపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ డిమాండ్ చేసింది. ఈ విషయంలో ముఖ్యమం త్రి మాణిక్ షా జోక్యం చేసుకోవా లని కోరారు. మరోవైపు, ఈ వివాదంపై కాలేజీ యాజమాన్యం స్పందించింది. ఈ విగ్రహం హిందూ దేవాలయాల్లోని సంప్రదా య శిల్ప రూపాలకు కట్టుబడి ఉందని, మతపరమైన మనోభావాలను కించపరిచే ఉద్దేశం లేదని అధికారులు వివరించారు. అయితే, చివరికి విగ్రహాన్ని ప్లాస్టిక్ షీట్‌లతో కప్పి మండపం వెనుక ఉంచారు. మరోవైపు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఏబీవీపీ, బజరంగ్ దళ్ దీనిపై తమకు ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

# పుష్ప-2కు ఆ రెండు సినిమాలే టార్గెట్

## ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప-2




భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.



## నటి పావని కరణంకు ట్రోలింగ్ సెగ



పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ పాత్ర స్వభావాన్ని మార్చి సినిమాలో బిగ్ ట్విస్ట్ తెప్పించిన నటి పావని కరణం. అజయ్ కూతురిగా పుష్పరాజ్ ని చిన్నాయన అంటూ పిలుస్తూ కావేరి పాత్రలో అలరించిన ఆమెకు ప్రస్తుతం ట్రోలింగ్ సెగ తగులుతుంది. సినిమాలో ఆమెపై చేయేస్తేనే ప్రాణాలు తీసిన పుష్పరాజ్ రియల్ లైఫ్‌లో అయితే రాలేదు కదా! ఇంతకీ ఏం జరిగిందంటే.. మంచి థియేటర్ యాక్టింగ్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న పావనిని చూసి సుక్కు ఇంప్రెస్ అయ్యి ఆమెకు పుష్ప ఫ్రాంచైజీ లో చోటు కల్పించాడు. అంతకు ముందు ఆమె తిరువీర్ 'పరేషాన్' మూవీలో ఫిమేల్ లీడ్‌గా కనిపిచింది. ప్రస్తుతం కావేరిగా ఫేమస్ అయినా 'సమోసా తింటవా శిరీషా' ఐకానిక్ డైలాగ్ తో అందరికి పరిచయమే. అయితే 'పుష్ప 2'తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న ఆమె వరుస పోస్టులతో సుకుమార్‌కి, అల్లు అర్జున్‌కి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఒకటి, రెండు పోస్ట్‌లు వరకు ఓపిక పట్టిన నెటిజన్లు ఆ పోస్టులు కాస్త 4, 5 కావడంతో చిరాకు పడుతున్నారు. దీంతో ఆమె పోస్టుల క్రింద ఇక ఆపేయ్ చిరాకు వేస్తుంది అని కామెంట్ చేస్తున్నారు. కావేరి పాత్రను పార్ట్ 1లోనే లేపేసి ఉంటే మాకు ఈ నస తప్పేది అంటూ కామెంట్ చేస్తున్నారు.

## ప్రైవేసీ ఇవ్వండి

విజయ్‌దేవరకొండ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఎదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్ల్యారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా" అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద 'ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్' అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.





## సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్ ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?



బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## 'ముఫాసా' ది లయన్ కింగ్' సరికొత్త రికార్డు





సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా' ది లయన్ కింగ్' నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పుతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.

## ఇవెంట్‌లో సందడి చేసిన అభిషేక్.. ఐశ్వర్య



బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్. సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్-అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంటర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు.

## అమరన్‌కు అవార్డుల పంట..

ఉత్తమ నటుడిగా విజయ్‌సేతుపతి కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

అవార్డ్ విజేతలు..

అమరన్ :ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్

ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్

మహారాజ :

ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి

ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్ ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)

ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)

ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,